## వార్షిక రుణప్రణాళిక రూ.13378.17 కోట్లు





# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 15 మే, 2025 | పేజీలు : 08


## స్వయం ఉపాధితో మహిళల
# ఆర్థిక బలోపేతం



### ప్రభుత్వ శిక్షణలు, పథకాలు సద్వినియోగం చేసుకోవాలి
### ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** ప్రభుత్వం అందజేస్తున్న శిక్షణలు, పథకాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్‌లో గత నెల 12 నుంచి ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారథ లక్ష్యంగా, వారు ఆర్థికంగా బలోపేతం కావాలన్న ఉద్దేశ్యంతో విభిన్నంగా ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్‌లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ ఆటోలను పైసా ఖర్చు లేకుండా నడుపుకోవచ్చని, తద్వారా రోజువారీ ఆదాయం సంపాదించవచ్చని అన్నారు. ముఖ్యంగా పాఠశాల విధ్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందవచ్చని సూచించారు. జీవన ప్రమాణానికి, పెరగుతున్న తరువాయి 7లో





# కొత్త ఇంటి నిర్మాణం కలేనా..!

### పెరుగుతున్న సిమెంట్ స్టీల్ ధరలు..
### దిగులు చెందుతున్న గృహనిర్మాణదారులు..
### నెల రోజుల్లో ఒక్కో బస్తాపై రూ.50 నుంచి 70 పెరుగుదల..
### మరో రూ.20 లు పెరిగే అవకాశం..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** : సొంతింటి కల నెరవేర్చుకోవాలని ప్రతీ ఒక్కరికి ఆశ ఉంటుంది.ఆ కల నెవవేర్చు కునేందుకు అహర్నిశలూ కష్టపడుతుంటారు.కొంత పొదువు చేసి మరికొంత బ్యాంకు నుంచి రుణం తీసుకుని ఆ కల ను నెరవేర్చుకుంటారు.కాలంతో పాటు వ్యక్తి ఆలోచనలో మార్పు.ప్రపంచీ కరణ నేపథ్యంలో పెరుగుతున్న ఆదాయంతో కొత్త ఇంటి నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇస్తున్నారు.అయితే పెరుగుతున్న సిమెంట్,ఐరన్ ధరలు వారి ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి.ధరల కారణంగా సొంతింటి కల సాకారమయ్యే పరిస్థితులు కనిపించడం లేదని గృహ నిర్మాణదారులు వాపోతున్నారు.నెలరోజుల వ్యవధిలో అన్ని కంపెనీల సిమెంట్ ధరలు రూ.50 నుంచి రూ.70 వరకు పెరిగాయి,మే నెల చివరి నాటికి మరో రూ.20 పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.మార్చి నెలలో బ్రాండెడ్ కంపెనీ సిమెంట్ ధర బస్తా రూ.277 ఉండగా,ఏప్రిల్ నెల మొదటి వారం వచ్చే సరికి రూ.327కి పెరిగింది,ఏప్రిల్ 23న రాత్రి మరో రూ.10 పెరిగి రూ.337కి చెరింది,ఏప్రిల్ నెలలో ఒక్కో బస్తాపై రూ.50 మేర తరువాయి 7లో



# రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను విచారించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :** భూభారతి నూతన ఆర్ఒఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి దరఖాస్తు దారులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని పెంచికల్‌పేట మండలం బొంబాయిగూడ గ్రామంలోని ప్రభుత్వం పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తరువాయి 7లో

# ఆత్మకు ఆదరణ కరువు..!

### పత్తాలేని సదస్సులు,యాత్రలు..
### అన్నదాతకు అవగాహన కార్యక్రమాలు లేవు.నాలుగేళ్లుగా నిలిచిన పథకం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** : వ్యవసాయం లాభసాటిగా మార్చడంలో భాగంగాఅన్నదాతలకు ఆధునిక విజ్ఞానం,అవగాహన కల్పించడానికి కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజేన్సీ (ఆత్మ) కు నిధుల కటకట పట్టుకుంది.జిల్లాలో నాలుగేళ్లుగా ఆత్మ పథకానికి నిధులు విడుదల కాకపోవడంతో కార్యక్రమాలు నిలిచిపోయాయి.కేంద్రప్రభుత్వం 60 శాతం,రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించి వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే సాగుతోపాటు అనుబంధ రంగాలైనపాడి,పశుసంవర్ధక,ఉద్యాన,వ్యవసాయ,మత్స్యశాఖల అధికారులు సంయుక్తంగా రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంటుంది.ప్రస్తుతం జిల్లాలో వానకాలంసీజన్ ప్రారంభమైనప్పటికీ ఆత్మ కింద ఎటువంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు.ఫలితంగా రైతులకు సాగు సమయంలో తీసుకోవాల్సిన సాంకేతిక అంశాల పైన అవగాహన కరవవుతోంది.విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో రైతులకు సూచనలు,సలహాలు..

### విడుదల కాని నిధులు..

ఆత్మద్వారా సూచనలు అందించేందుకు ప్రభుత్వానికి  నిధులు మంజూరు కోసం అధికారులు ప్రతిపాదనలు పంపించగా ఆమోదం లభించిన నిధులు మంజూరు జరగలేదు.నిధులు విడుదల కాకపోవడంతో వ్యవసాయ అధికారులు,సంబంధిత రంగాల అధికారులు రైతులకు ఎటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదు.గత ఏడాది సైతం ఆత్మ కార్యక్రమాలకు నిధులు మంజూరుకాలేదు.సుమారు నాలుగైదు సంవత్సరాల నుంచి ఆత్మ నిధులు సరైన సమయాల్లో రాకపోయినప్పటికీ వ్యవసాయ అధికారుల వద్ద నిలువ ఉన్న ఇతర నిధుల ద్వారా కార్యక్రమాలు చేపట్టారు.గత నాలుగేళ్లుగా ప్రభుత్వం ఒక్క పైసా విడుదల చేయకపోవడం,ఇతర నిధు లు అందుబాటులో లేకపోవడం తదితర కారణాల వల్ల అధికారులు ముందుకు కదలడం లేదు.

### అనుబంధశాఖల్లో నూ ఇదే పరిస్థితి..

వ్యవసాయంలో రైతులు తరువాయి 7లో

## మహిళా అవయవదానం



**ప్రజాపక్షం/వీణవంక** : వీణవంక మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన కొమ్మిడి మాన్యశ్రీ ఇటీవల శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బుధవారం రోజున మృతి చెందారు. భౌతికంగా ఆమె మన మధ్య లేకపోయినా ఆమె అవయవదానంతో సుస్థిరంగా ఆమె జ్ఞాపకాలు ఉండాలని తలచిన కుమారులు అనిల్‌రెడ్డి, అజిత్ రెడ్డిలు అవయవదానానికి ఒప్పుకున్నారు. కుటుంబ సభ్యుల ఔధార్యానికి పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## 17న శ్రీరామ హనుమాన్ శోభాయాత్ర



**ప్రజాపక్షం/జమ్మికుంట** : జమ్మికుంట పట్టణంలో ఈనెల 17న జరిగే శ్రీరామ హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని వేద పండితులు డింగిరి రవికుమార్, యాత్ర నిర్వాహకులు ఆకుల రాజేందర్, కొలకాని రాజులు కోరారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గని స్వామి ప్రసంగం, సాంస్కృతిక కార్యక్ర మాలను తిలకించాలన్నారు. తదుపరి స్వాములకు అల్పాహార నిర్వహిస్తున్నామని తెలిపారు.

## మొరాయించిన రైల్వే గేటు



గంట పాటు ప్రయాణికుల అవస్థలు

**ప్రజాపక్షం/గంగాధర** ః గంగాధర మండలం (తుర్కాశీనగర్) కరీంనగర్ జగిత్యాల రహదారిపై 29/టి రైల్వే గేటు వద్ద సాంకేతిక లోపంతో రైలు వెళ్లిపోయినప్పటికీ గేటు లాక్ తెరుచుకోకపోవడంతో సుమారు గంటకు పైగా రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారి కావడంతో మధ్యాహ్నం బారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఎండలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాల నుంచి అత్యవసర చికిత్స కోసం కరీంనగర్, హైదరాబాద్ నగరాలకు రోగులను ఆసుపత్రికి తీసుకెళ్లే ఆరు అంబులెన్స్‌లు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు. కొంత మంది ద్విచక్ర వాహనదారులు గేటు కింద నుంచి వాహనాలను తరలించుకుని వెళ్లిపోయారు. చివరకు గంట తర్వాత గేటు తెరుచుకోవడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికైనా నాయకులు, సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ప్రధాన రహదారిపై బ్రిడ్జి నిర్మించి వాహనదారుల సమస్యలు తీర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పట్టుదలతో పనిచేస్తే వ్యాపారంలో లాభాలు

మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు



**ప్రజాపక్షం/కొత్తపల్లి** : పట్టుదలతో పనిచేస్తే వ్యాపారంలో లాభాలు వస్తాయని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అన్నారు. కొత్తపెల్లి మండలం చింతకుంట గ్రామంలోని శాంతినగర్‌లో బుధవారం శ్రీ సేవా లాల్ మహరాజ్ కాంప్లెక్స్‌లో రాయల్ బేకరీ అండ్ ఫాస్ట్ ఫుడ్‌ను మాజీ వైస్ ఎంపిపి తిరుపతి నాయక్‌తో కలిసి ప్రారంభించారు. నారదాసు లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ నేటి తరం యువతరం కష్టపడి తమ కుటుంబాన్ని పోషించడం కోసం ఏదో రకమైన వ్యాపారం చేస్తూ జీవిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు ఏ పని లేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలం గాణ అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ముందుకు ఎదుగుతుందంటే అందుకు కారణం యువతర మేనన్నారు. ఏదో ఒక పనిచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో పని చేస్తున్నారని, అందుకోసమే తెలంగాణ ముందు వరసలో ఉందని చెప్పారు. ఉద్యోగమే కాదని వ్యాపారంలోనూ అధిక లాభాలు సంపాదించి అభివృద్ధి చెందవచ్చనే విశ్వాసాన్ని నమ్మకాన్ని కలిగించారన్నారు. కల్పన రాజు నాయక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ నజీమా బేగం, బిజెపి నాయకులు సదానందంనాయక్, బిఆర్‌ఎస్ నాయకులు చెట్టుపెల్లి నరేందర్, మల్లేశం, భాస్కర్ నాయక్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ రవి నాయక్, గిరిజన నాయకులు రంగనాయక్, మోహన్ నాయక్, పాప నాయక్, జాంగిర్, పైడిపాల రవి, శ్రీనివాస్ నాయక్ తదితరులున్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి


**ప్రజాపక్షం/కొత్తపల్లి** : వివిధ మార్గాలకు చెందిన ప్రజలు ఈ మద్యకాలంలో జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. సెల్‌ఫోన్‌లో వస్తున్న వివిధ రకాల మెసేజ్‌లను గుడ్డిగా నమ్మి తెరవకూడదని సూచించారు. జిల్లా పోలీస్ కమిషనర్ గౌలం, రూరల్ ఏసిపి శుభం శుక్లా నగ్రాలా ఆదేశాల మేరకు బుధవారం కొత్తపల్లి మండలం రేకుర్తిలోని లయోలా కాలేజీ ఆవరణలో దేశ సైన్యం, వివిధ రక్షణ విభాగాల్లో ఉద్యోగాల ఎంపిక కోసం శిక్షణ పొంతున్న యువకులతో కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సైబర్ మోసాలు, మాదకద్రవ్యాలు, మత్తు పధార్థాల వినియోగం, దుష్పరిణామాలు అంశంపై అవగాహన కల్పించారు. సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తమ కష్టార్జితంతో సంపాదించి బ్యాంకుల్లో దాచుకున్న డబ్బులను తస్కరించేందుకు సైబర్ నేరగాళ్లు పలు రకాల ఎత్తుగడలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అనునిత్యం అప్రమత్తత అవగాహన కలిగి ఉండడాన్ని ఆయుధంగా మలుచుకోవాలని చెప్పారు. తమ కుటుంబ సభ్యులు, బంధువులు డిజిటల్ అరెస్ట్ అయ్యారంటూ సైబర్ నేరగాల్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని, చట్టపరంగా డిజిటల్ అరెస్టు అనేది ఉండదని స్పష్టం చేశారు. వివిధ వర్గాల ప్రజలను మానసికంగా ఒత్తిడికి గురిచేసి డబ్బులను కాజేసేందుకు సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్న చర్యల అని గుర్తించాలని చెప్పారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆకర్షణీయమైన ప్రకటనలను గుడ్డిగా నమ్మి మోసపోవద్దన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పధార్థాలకు అలవాటై యువత బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి, శిక్షణ విభాగం ఇంచార్జి సతీష్ రెడ్డితో పాటు శిక్షణ పొందుతున్న 200 మంది యువకులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/కొత్తపల్లిః** ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. అక్రమ ఇసుక రవాణాదారులతో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుంచి ఇళ్లు, ఇతరత్రా నిర్మాణాలకు ఇసుకను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుంచి అక్రమంగా తరలించబడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు. ఇల్లు నిర్మిస్తున్న యజమానులు, బిల్డర్లపై కేసులు నమోదు చేసే అవకాశాలున్నాయని చెప్పారు. గతంలో కేసు నమోదైన చేగుర్తి, దుర్శేడ్ గ్రామస్తులు తొమ్మిది మందిని కరీంనగర్ మండల తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి అక్రమ రవాణా చేపట్టకుండా ముందస్తుగా లక్ష రూపాయల పూచీకత్తుపై బైండ్ ఓవర్ చేయబడిందని పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ ఎస్ఐ లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

## చామన్‌పల్లిలో డిపిఒ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/కొత్తపల్లి** : కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి గ్రామపంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. నర్సరీల మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. తడి పొడి చెత్త శుద్ధి కేంద్రం, వైకుంఠదామాలను పరిశీలించారు. ప్రత్యేకంగా గ్రామంల ఉన్న వర్మీకంపోస్ట్, విటమిన్ గార్డెన్లను, పారిశుద్ధ్య పనులను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. అనంతరం పారిశుద్ధ్య జోనల్ ప్లాన్, ఉపాధి హామీ పనులను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపివో జగన్‌మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె.మహేందర్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, రికార్డు అసిస్టెంట్ సాయిలు తదితరులున్నారు.

## జిల్లా జైలు, సఖీ కేంద్రాన్ని సందర్శించిన మహిళా కమిషన్ మెంబర్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి** : శక్తిసదన్, సఖి, కారాగారాలను సందర్శించాలన్న జాతీయ మహిళా కమిషన్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కారాగారాన్ని, సఖి కేంద్రాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యు రాలు కటారి రేవతి రావు బుధవారం సందర్శించారు. జిల్లాలో జైలులో మహిళా ఖైదీలతో మాట్లాడి వారికి ఏర్పాటు చేసిన సదుపాయాలు, అందిస్తున్న ఆహారం, వైద్య సేవలు తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఖైదీల ఆద్వర్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన అగర్బత్తీల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించారు. సప్తగిరి కాలనీలోని సఖి కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు తనిఖీ చేశారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను పరిశీలించారు. బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా కమిషన్ సభ్యురాలు వెంట జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సఖి కేంద్రం అడ్మిన్ లక్ష్మి, కో ఆర్డినేటర్ శ్రీలత ఉన్నారు.

## ఎఐవైఎఫ్ జాతీయ మహాసభలకు హాజరై ప్రతినిధులు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి** : ఎపిలోని తిరుపతిలో జరగనున్న ఎఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలకు కరీంనగర్, సిద్దిపేట జిల్లాల నుంచి ప్రతినిధులు తరలివెళ్లారు. మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఈ నెల 15న వేలాది మంది యువతీ యువకులతీ భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. 16,17,18 తేదీలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలు, విద్య, ఉపాధి అవకాశాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణను రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహాసభలకు తరలివెళ్లి వారిలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కనుకుంట్ల శంకర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్రాహ్మణపల్లి యుగేందర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బోనగిరి మహేందర్, జనగాం రాజ్‌కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బిచ్చల శ్రీనివాస్, ఎలిగేటి రాజశేఖర్ తదితరులున్నారు.

## అనుమతులు లేని మట్టి తవ్వకాలపై చర్యలు

సిపిఎం మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్



**ప్రజాపక్షం/జమ్మికుంట** : జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలోని చాకిరికుంట, అంకుశవాలి కుంట చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు చేపడుతున్నారని సిపిఎం మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్ ఆరోపించారు. ఈ మేరకు ఎస్సారెస్పీ ఏఈకి ఫిర్యాదు చేయగా జేసిబిని, ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశామని చెప్పినా మరుసటి రోజు నుంచి యధావిధిగా తవ్వాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ చెరువు కుంటలను తవ్వడం మూలంగా మూగజీవులు నీళ్లు తాగడానికి ఇబ్బందులు ఏర్పడతాయని, అదేవిధంగా మనుషులు సైతం చనిపోయే అవకాశాలు ఉంటాయన్నారు. స్థానిక అధికారుల అండదండలతో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా కలెక్టర్, ఎస్సారెస్పీ ఉన్నతాధికారులు స్పందించి బాద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో సిపిఎం ఆద్వర్యంలో ఎస్సారెస్పీ డిఈ, ఏఈ ఆఫీసులను ముట్టడించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## భూమాత శాంతికి బూరెలు



**ప్రజాపక్షం /చందుర్తి:** శాస్త్ర సాంకేంతిక జ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న ప్రజలు తమలో ఉన్న మూఢ విశ్వాసాలను మాత్రం నేటికి విడువలేక పోతున్నారు .మండలం లో ఇటీవల కొద్ది క్షణాల పాటు భూమి కంపించింది.దీనితో భూతల్లికి ఆకలి వేసి కంపించిందని,బూరెలు వండి పెడితే భూతల్లి ఆకలి తీరుతుందని పుకారు చెక్కర్లు కొట్టడంతో ప్రజలు బూరెలు వండి ఇండ్లలోని కూరాడు కుండల వద్ద ఉంచి శాంతించమని వేడుకొని భూమి లో పాతి పెడుతున్నారు.సాధారణంగా భూమి లోపలి పొరల్లో కదలికల వల్ల భూమి కంపిస్తుందని తెలిసిన వారు చెప్పినా వినకుండా ఈ విధంగా చేస్తూ ఉండడం తో ప్రజల విశ్వాసాలకు వమ్ము చేయకూడదని చదువుకున్న వారు సైతం మిన్నకుంటున్నారు.ఏది ఏమైనా ప్రజలు మూఢనమ్మకాలను , మూఢ విశ్వాసాలను విడనడాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

## బీరప్ప కల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం నమిలి గుండుపల్లి, బాలరాజ్ పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీబీరప్పకామరతి స్వామివార్ల కల్యాణ మహోత్సవంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాలరాజు పల్లిలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రభుత్వ విప్ ప్రారంభించారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.

# పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి పెన్షన్ దారులకు పెన్షన్ను పెంచాలని సింగరేణి రిటైర్డ్ ఎం ప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. సమాచార హక్కు చట్టం2005 మార్గ దర్శనం అనుసరించి సింగరేణి వ్యాప్తంగా కనీస పెన్షన్ రూ.1000 తీసుకునేవారు ఎంత మంది? మొత్తం పెన్షనర్లు ఎంత మంది? పెన్షన్ ఆగిపోయిన వారు ఎంతమంది?ఉన్నారని గోదావరి ఖని, కొత్త గూడెం ప్రాంతీయ కమిషనర్ల కు లేఖ వ్రాయగా ఈ క్రింది సమాచారం ఇచ్చినారని తెలిపారు.సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం1998 ప్రకారం పెన్షన్ చెల్లింస్తున్నారు. ఇట్టి పెన్షన్ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ప్రధాన కార్యాలయం ఝార్ఖండ్ రాష్ట్రంలోని ధన్ బాద్ పట్టణంలో ప్రధాన కార్యాలయం కలదు.తెలంగాణా లో గోదావరిఖని, కొత్తగూడెంలో ప్రాం తీయ కమిషనర్ల పరిధిలో 31,32,015 వరకు గోదావరి ఖని ప్రాంతీయ కమిషనర్ పరిధిలో 6215 మందికి, కొత్త గూడెం ప్రాంతీయ కమిషనర్ పరిధిలో 2134 మొత్తం 8349 మందికి కనీస పెన్షన్ రూ.1000 చెల్లిస్తున్నారు. సింగరేణి వ్యాప్తం గా గోదావరిఖని ప్రాంతీయ కమిషనర్ కార్యాలయం నుంచి 64276 మందికి, కొత్తగూడెం రీజియన్ లో 18111 మొత్తం 82387 మంది పెన్షన్ పొందుతున్నారు. ప్రతి నెల గోదావరిఖని రీజినల్ కమిష నర్ పరిధిలో రూ.59,85,58,736 కోట్లు, కొత్తగూడెం రీజినల్ కమిషనర్ పరిధిలో రూ.20,06, 15,726 కోట్లు మొత్తం రూ.79,91,74,462 చెల్లిస్తున్నారు.లైఫ్ సర్టిఫికెట్ సమర్పించంకపోవడంతో గోదావరి ఖని కమిషనర్ పరిధిలో3240 మందికి కొత్తగూడెం పరిధి లో 1818 మందికి మొత్తం 5058 పెన్షన్ ఆగిపోయింది. అతి తక్కువ పెన్షన్ పొందు తున్న వారు పెన్షన్ పెరగక చాలా అవస్థలు పడుతున్నారు.కావున యూనియన్ నాయకులు వారిని ఆదుకోవాలి.

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గతం కంటే ఎన్నో రెట్లు వేగవంతంగా రైతుల పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ మే 13 నాటికి 2022–23లో 11వేల 26 మంది రైతుల నుంచి 88 వేల 930 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 11 శాతం చెల్లింపులు, 2023 –24లో28 వేల 427 మంది రైతుల నుంచి 2 లక్షల 11 వేల 449 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 72 శాతం చెల్లిం పులు చేయగా ప్రస్తుత సంవత్సరం 29 వేల 206 మంది రైతుల నుంచి 2 లక్షల 18 వేల 392 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి 82% చెల్లిం పులు పూర్తి చేశామని అన్నారు.మే 13 నాటికి గతం కంటే ఎన్నో రెట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో రైతులకు వడ్ల డబ్బులు సకాలంలో చెల్లిస్తు న్నామని తెలిపారు.భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని, నాణ్యత ప్రమాణాలను పరీక్షించి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు పట్ల రైతులు అనవసర ఆందోళనలకు గురి చేయవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సమ్మర్‌క్యాంపు విద్యతోపాటు ఆటల పోటీలు



**ప్రజాపక్షం/ముత్తారం :** సమ్మర్ క్యాంపు విద్యార్థులకు ఆటపాటలతోపాటు విజ్ఞానం పెంచుకునేలా పలు అంశాలపై చిన్నారులకు శిక్షణ ఇస్తున్నారు. యోగా, మెడిటేషన్ చేయిస్తూ వాటి వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులను మండల విద్యాధికారి హరిప్రసాద్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆటల పోటీల్లో పోటీతత్వం అలవడేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.అలాగే స్థానికంగా సేకరించిన మట్టి, కాగితాలతో బొమ్మసమ్మర్ స్పెషల్ లను తయారు చేయించి వారిలో దాగి ఉన్న కళాత్మక నైపుణ్యాన్ని వెలికితీయడం జరుగుతుందన్నారు. వీటితోపాటు పాఠశాల ఆవరణలో చిన్నారుల చేత మొక్కలు నాటించి వాటి ఆలనపాలన ఎలా చూడాలో శిక్షణ ఇస్తున్నారు. తద్వారా ఇంటి పరిసరాల్లో ఖాళీ స్థలాలను ఎలా సద్వినియోగం చేసుకో వాలో అవగాహన కల్పిస్తున్నారు.

# మహిళా సంఘాల ద్వారా వృద్ధాశ్రమం నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పెద్దపల్లి జిల్లాలో వృద్ధాశ్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరెట్ లో వృద్ధాశ్రమం నిర్వహణ అవగాహన ఒప్పందం కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. మాట్లాడుతూ మహిళా సంఘాలు పొదుపు తదితర విషయాలే కాకుండా సామాజిక సేవకు ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 లక్షల రూపాయల ఖర్చుతో వృద్ధాశ్రమాన్ని నిర్మించామని ఆయన తెలిపారు. వృద్ధాశ్రమంలో నిరాదరణ లో ఉన్న 50 వయోవృద్ధులు మందికి ఆశ్రయం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. అయితే ఈ ఆశ్రమాన్ని నిర్వహించటానికి జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు కోరగా అర్హతగల సంస్థలు ఏవీ రాకపోవడంతో జిల్లా మహిళా సమాఖ్య వారికి ఈ బాధ్యతను అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు.వృద్ధాశ్రమాన్ని నిర్వహించడమే కాకుండా సంవత్సరానికి సుమారు ఆరు లక్షలు వృద్ధుల కోసం మహిళా సంఘం ఖర్చు చేయడానికి ముందుకు రావడం వారి సామాజిక బాధ్యతను గుర్తు చేస్తుందని కలెక్టర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమం నిర్వహణ విషయమై జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాలరావు తో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు స్నేహ



కార్యదర్శి శోభ ,కోశాధికారి స్వప్న అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా యువ వికాసం అర్హుల జాబితా ఎంపిక

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రాజీవ్ యువ వికాసం కోసం పథకం క్రింద అర్హుల జాబితా ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసం, నీటి పారుదల శాఖ కాల్వల రిన్నోవేషన్‌పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం క్రిందస్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అర్హులైన దరఖాస్తుల వివరాలను బ్యాంకర్లు వెంటనే సంబంధిత ఎంపీడీఓ లకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకర్లు అందించిన జాబితాను ఎంపిడిఓ పరిశీలించి గత ఐదు సంవత్సరాలలో కార్పొరేషన్ ద్వారా ఇతర రుణాలు, యూనిట్లు ఏమైనా పొందు ఉన్నారా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉందో పరిశీలించి తుది అర్హుల జాబితాను పారదర్శకంగా ఎంపిక చేసి ఎమ్మెల్యేలకు త్వరితగతిన రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోనీ వివిధ సాగునీటి ప్రాజెక్టుల కింద ఉన్న కాల్వల రిన్నోవేషన్, కాల్వలలో ఉన్న పిచ్చి మొక్కలు,చెత్త తొలగింపు, అక్కడక్కడ మరమ్మత్తు పను లను గుర్తించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.


## పుస్తె మట్టెలు వితరణ



**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గౌరీ శంకర్ లక్ష్మి కూతురు వివాహం ఉందని తెలపగా, చిట్నేని మాధవి వెంకటేశ్వర్ రావు నూతన వధువుకు పుస్తె మట్టెలు పంపించారు. బుధవారం విద్యాసాగర్ రావు చేతుల మీదుగా వారికి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏంఎపిసి వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు, గౌరీ సురేష్ పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య..

**- ఫీట్స్‌వ్యాదే కారణమా!!**



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఫీట్స్ వ్యాధితో గత కొంత కాలంగా భాదపడుతూ ఎల్లారెడ్డిపేట గొల్లపల్లి గ్రామానికి చెందిన ముద్రకోల అంజలి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముద్రకోల శంకర్ కు ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.చిన్న కుమార్తె అంజలికి పలుమార్లు మూర్చ వ్యాధితో భాదపడుతుందని అన్నారు.తల్లితండ్రులు మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రుల చుట్టు తిరిగినా ప్రయోజనం లేకపోవడంతో నిరుపేద కుటుంబానికి చెందిన అంజలి తీవ్ర మనస్థాపం చెంది ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.తన తల్లితండ్రులకు ఇబ్బందులు తలెత్తకూడదని బుధవారం ఉదయం గదిలోకి వెళ్లిన అంజలి ఎంతసేపటికి రాకపోవడంతో తన సోదరుడు మల్లికార్జున్ చూసే సరికి విగతజీవిగా ప్యాన్‌కు ఉరి వేసుకుని ఉండతంతో బోరున విలపించారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకుని పోస్టుమార్టం కోసం సిరిసిల్లా ఆసుపత్రికి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు అయినట్లు ప్రొబేషనరీ ఎస్సై లక్ష్మ ణ్ మీడియా ప్రకటనలో తెలిపారు.

# వేములవాడలో బంద్ సంపూర్ణం



## స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్న వాణిజ్య,వ్యాపార సంస్థలు

**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంలో బుధవారం ఆలయ పరిరక్షణ సమితి, ప్రతిపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన బంధుకు సంపూర్ణంగా సహకరించిన వాణిజ్య వ్యాపార సంస్థలకు ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రతాప రామ కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తుల దర్శనాలు నిలిపి వేయొద్దంటూ, అభివృద్ధి పేరిట విగ్రహాలను తొలగించొద్దు అంటూ రాజన్న ఆలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వేములవాడ సంపూర్ణ బందును పాటిస్తున్నాయి. దుకాణాలు, హోటళ్ళు, వర్తక వాణిజ్య కేంద్రాలు మూసి వేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రతాపరామ కృష్ణ మాట్లాడుతూ, అభివృద్ధికి తాము ఆటంకం కాదని, అయితే అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసి వేస్తే ఊరుకునేది లేదని, అలాగే దేవాలయంలో ఎలాంటి విగ్రహాలను ముట్టుకోవద్దని డిమాండ్ చేస్తూ ఈరోజు బంద్ పాటిస్తున్నట్లు చెప్పారు. రామతీర్థపు రాజు మాట్లాడుతూ ఆలయానికి ఎన్ని నిధులు కేటాయించారు చెప్పకుండా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామంటూ, భక్తులకు ఎలాంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారో వివరించి. దేవాలయంలో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా నిర్మాణ పనులు చేపడితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని నిరంతర దర్శనం కూడా కల్పించాల్సి ఉంటుందని అన్నారు. అయితే కాంగ్రెస్ నాయకులు మాత్రం బంద్ లో పాల్గొన వద్దంటూ చేసిన ప్రచారం విఫలమైంది.

# నీటి సమస్య తీర్చిన ప్రభుత్వ విప్

### అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ప్రజల కృజ్ఞతలు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలొని హనుమాన్ వాడలో నీటి సమస్య ఉండగా కాలనీ వాసులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన విప్ లక్ష్మణ్ కుమార్ బుధవారం బోర్ వేయించి మోటార్ పిట్ చేయించి నీటి సమస్యను తీర్చారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సహకరించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ కు ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేని శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న, మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగ శ్రీనివాస్, నక్క శంకర్, పొనకంటి కైలాసం, నగునూరి వెంకన్న ,సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షులు కుంట మహేష్, దూడ తిరుపతి, విలసాగరపు లక్ష్మిపతి,జక్కుల లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిల్లలకు టేక్ హోమ్ రేషన్ పంపిణీ



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** అంగన్వాడీ స్కూల్లకు వేసవి సెలవులు ఉన్నందున పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు బుధవారం టెక్ హోమ్ రేషన్ పంపిణీ చేశారు.జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ అంగన్వాడీ కేంద్రంలో సెక్టార్ 1 సూపర్ వైజర్ కవితారాణి ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహనా కల్పించారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అంగన్వాడీ స్కూల్లకు ఈసారీ ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించిన దృష్ట్యా పిల్లలు, గర్భిణీలు, బాలింతలు,ప్రీ స్కూల్ పిల్లలకు సూపర్ వైజర్ కవితరాణి బియ్యం, పప్పులు, గ్రుడ్లు,నూనె, బాలామృతం, పాలు ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు.పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు ఎత్తులు, బరువులు చూసి,ఇమ్యూనైజేషన్ సందర్భంగా వైద్య సిబ్బంది పిల్లలకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాదేశి శిరీష, ఆశా కార్యకర్త మంజుల, అంగన్వాడీ టీచర్ అరుణ, బాలింతలు, గర్భిణీలు, పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

# బిబికె క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి



ప్రజాపక్షం/గొల్లపల్లి : గొల్లపల్లి మండలం లోని భీం రాజ్ పల్లి గ్రామంలో బి బికె( భీం రాజ్ పల్లి బొమ్మెన కుమార్ ) ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ను ప్రభుత్వ విప్పు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి టాస్క్ వేసి బుధవారం ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. యువతను ప్రోత్సహించేందుకు ఏర్పాటుచేసిన సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, బి బి కే ఫౌండర్ బొమ్మన కుమార్ ను కాంత కుమారి అభినందించారు. ఆయన చేస్తున్న సామాజిక సేవలు అభిన ందనీయమన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 జట్లు కార్యక్రమంలో పాల్గొనిచుండగా అందరూ అద్భుతమైన ఆటను ప్రదర్శించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తద్వారా యువత ఆరోగ్యంగా ఉంటారని యువత క్రీడలపై దృష్టి సారి ంచాలన్నారు. క్రీడల్లో యువత రాణించి రాష్ట్రానికి దేశానికిపేరుతీసుకురావాలన్నారు.బిబికెఫౌండర్ బొమ్మన కుమార్,గ్రామపెద్దలు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో త్వరలో సాండ్ టాక్స్ అమలు

* ట్రాక్టర్ యజమానులు పూర్తి వివరాలు కలెక్టరేట్‌లో నమోదు చేసుకోవాలి
* వారం రోజుల్లోగా దరఖాస్తులు అందజేయాలి
* కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి:** జిల్లాలో త్వరలో సాం డ్ ట్యాక్స్ ద్వారా ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇసుక రవాణా పూర్తిగా త్వరలో ఆన్‌లైన్ చేయ నున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని ట్రాక్టర్ యజమానులందరూ బాధ్యులు తమ వాహనాల లైసెన్స్ ఇతర అన్ని పత్రాలు డ్రైవింగ్ వివరాలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు అలాగే జిల్లా కలెక్టర్ పేరిట రూ.లు 10వేల డీడీ తీయా లని తెలిపారు. ఆయా వివరాలు, పత్రాలను జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలోని సిసెక్షన్ సూపరింటెండెంట్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. వాహన యజమానులు, బాధ్యులు ఈ వివరాలన్ని వారం రోజు ల్లోగా అందజేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అనుమతి పొందిన సాండ్ రీచ్‌ల నుండి మాత్రమే ఇసుక రవాణా చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# జువ్వాడి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/మల్లాపూర్:**బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దేవర సురేష్ రావు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సంగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం సంగెం శ్రీరాంపూర్ గ్రామంలోని స్వగృహంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నర్సయ్య, నారాయణ రెడ్డి, రవీందర్, కమలాకర్, సురేష్, సోమయ్య, శ్రీనివాస్, సాయన్న తదితరులు ఉన్నారు.

# ప్రజలు రేషన్ దుకాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలలోని సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన రేషన్ దుకాణాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సంగరావు బుధవారం ప్రారంభించారు. గత ఏడు సంవత్సరాలుగా వేరే గ్రామానికి చెందిన రేషన్ దుకాణా డీలర్ ఆధ్వర్యంలో నడుస్తుండడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే నూతన రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేశామన్నారు. గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కొత్తదామరాజుపల్లి గ్రామంలోఇందిరమ్మ ఇళ్ల పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అంతడపుల పుష్పలత నర్సయ్య, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పాతకాల కిరణ్, కమలాకర్, సురేష్, గంగారెడ్డి, రవి, ఆనంద్, సాయి, సుధాకర్, జలపతి రెడ్డి, సురేష్ తదితరులు ఉన్నారు.

## టెలి కమ్యూనికేషన్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిన అధికారులు..

**ప్రజాపక్షం/సారంగాపూర్:**సారంగాపూర్ ప్రజల సౌకర్యార్థం భారత్ టెలికమ్యునికేషన్స్ సంస్థ ప్రతిపాదనల మేరకు బుధవారం మండలంలోని రవీంద్రానగర్ గ్రామ సమీపంలో టవర్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినట్లు ఫరెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామకృష్ణరావు తెలిపారు.స్థానిక అటవీ అధికారులతో కలసి బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని హద్దులు ఏర్పాటు చేసి ఇవ్వడం జరిగిందన్నారు.నీకు కార్యక్రమంలో ఉప అటవీ క్షేత్ర అధికారి నజీర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతుల జిల్లా విద్యాధికారి పరిశీలన



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:**నిర్మల్ జిల్లా కేంద్రంలోని చాణక్య ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు సందర్శించి,ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, 100 శాతం హాజరు కావాలని,హాజరు కాని వారిపై చర్యలు తీసుకోబడతాయని సూచించారు.ఉపాధ్యాయులు ఉదయం ఉ.9 .30 ని.లకు హాజరు అయి ఆన్లైన్ లో హాజరు నమోదు చేయాలని,డి.ఆర్.పి.లు చెప్పే విషయాలు చక్కగా అవగాహన చేసుకోవాలని,ఈ శిక్షణను వినియోగించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త,కోర్స్ ఇంచార్జి యన్ ప్రవీణ్‌కుమార్,కోర్స్ ఇంచార్జి ,డిఆర్పిలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకుడు చిన్ని కృష్ణ సందర్శన



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నారాయణ పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను రాష్ట్ర పరిశీలకుడు చిన్ని కృష్ణ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు ఉపాధ్యాయుల నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని,కావున అందరూ హాజరు అయి శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే డి.ఆర్.పి.లు చెప్పిన భోధనా మెళకువలు,డిజిటల్ భోధనా పద్ధతులు,అభ్యసన ఫలితాల సాధన జీవన నైపుణ్యాల పెంపు,కృత్యాధార బోధన మొదలగు అంశాలు ఇవ్వబడిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని,వాటిని ఉపాధ్యాయులు అవగాహన చేసుకోవాలని ఆయన తెలిపారు.పాఠశాలలోని అన్నీ గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎఒరమణారెడిఎఎంఒ నర్సయ్య,కోర్స్ ఇంచార్జీలు,డి.ఆర్.పి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వర్ణోత్సవాల లోగో ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ మందమర్రి:**సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల జూన్ 2025 నాటికి 50 సంవవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో పాఠశాల స్వర్ణోత్సవాల లోకోను చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం నాయక్ కొత్తగూడెంలో ఆవిష్కరించారు. ఇప్పటి వరకు ఈ పాఠశాలలో 40 వేలకు పైగా విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసించి దేశ విదేశాలలో అనేక హోదాలో స్థిరపడ్డారు. సింగరేణి సంస్థలో అనేక మంది విద్యార్థులు ఉన్నతాధికారులుగా సేవలు అందిస్తున్నారు. ఈ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, పది ఎకరాల స్థలములో విశాలమైన ఆట స్థలం, చక్కని త్రాగునీటి సౌకర్యం, ప్రభుత్వ ఉచిత మధ్యాహ్న భోజనం, దుస్తులు అనేక వసతులతో కూడిన సైన్స్ ల్యాబ్ డిజిటల్ ల్యామ్, లైబ్రరి , శుభ్రమైన లాయిలెట్స్ ఈ పాఠశాల ప్రత్యేకతలు అని బలరాం నాయక్ పునరుద్ఘాటించారు. లోకో ఆవిష్కరణ కార్యక్రమంలో బలరాం నాయక్‌తో పాటు సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్‌వి




సూర్యనారాయణ, డైరెక్టర్ (పా) మరియు సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటి ప్రెసెడెంట్ కె. వెంకటేశ్వరు, కార్యదర్శి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సునిల్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్‌పా మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ , ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. పాఠశాల కరెస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కార్మికులు సమ్మెకు దూరంగా ఉండాలి

### ... జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :**దేశవ్యాప్తంగా కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈనెల 20న తలపెట్టిన ఒక్క రోజు సమ్మెకు సింగరేణి కార్మికులందరూ దూరంగా ఉంటూ విధులకు హాజరుకావాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. సమ్మె డిమాండ్‌లలోని అంశాలు సింగరేణి కార్మికులకు సంబంధించినవి, యాజమాన్యం పరిధిలో తీర్చగలిగినవి కావని తెలిపారు. సంస్థకు సంబంధించిన సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పుడు కార్మికులు సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా? ఆలోచించుకోవాలని అన్నారు. ఒక్క రోజు సమ్మె చేయడం ద్వారా కంపెనీ వ్యాప్తంగా ఉత్పత్తి 2.15 లక్షల టన్నులు నష్టం, శ్రీరాంపూర్ ఏరియాలో 21 వేల టన్నుల ఉత్పత్తికి నష్టం వాటిల్లుతుందన్నారు. అలాగే కంపెనీ వ్యాప్తంగా రూ. 76 కోట్లు, ఏరియాలో రూ. 8.8




కోట్ల ఆదాయం నష్టం ఏర్పడుతుందన్నారు. సంస్థవ్యాప్తంగా కార్మికులు ఒక్క రోజు జీతం రూ. 13.07 కోట్లు, ఏరియాలో కార్మికులు రూ. 4 కోట్ల నష్టపోతారని తెలిపారు. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డే తొలగింపులో కొంత వెనుకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సంస్థ లక్ష్యసాధనలో కార్మికులు ముందుండాలని సమ్మెకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం సత్యనారాయణ, డిజిఎం పర్సనల్ అరవిందరావు, ఐఈడి(ఎస్ఈ) కిరణ్ కుమార్, సీనియర్ పిఒ కాంతారావు పాల్గొన్నారు.

# ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**జిల్లాలోని ప్రభుత్వ మైనారిటీ వసతి గృహ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో మైనారిటీ విద్యాసంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,202526 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ వసతి గృహాల్లో 5వ తరగతి,ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.6,7,8 తరగతులో పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.మైనారిటీ వసతి గృహాల్లో అవసరమైన వసతులు,నాణ్యమైన భోధన,రుచికరమైన ఆహారం లభించనున్నాయని,విద్యా సంవత్సరానికి అవసర



మయ్యే పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు.మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి,సీనియర్ జడ్జి రాధిక బుధవారం రోజు నారాయణ పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులను జిల్లా విద్యాధికారి రామారావు తో కలిసి,పరిశీలించి,ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా గౌరవ ప్రదమైన వృత్తి అని,ఉపాధ్యాయులు సమాజంలో గౌరవించబడతారని,వారు సమాజ నిర్మాతలు అని తెలిపారు.ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సు కోసం,విద్యార్థినుల భవిష్యత్తు కోసం పోక్సో చట్టం గురించి తెలుసుకోవాలని,ఉపాధ్యాయులకు పోక్సో చట్టం గురించి,చట్టం లోని పలు సెక్షన్స్ గురించి,శిక్షణ గురించి వివరించారు.విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సంఘటనల గురించి



వివరిస్తూ,విద్యార్థినులను అప్రమత్తం చేయాలని,వాటి బారి నుండి ఎలా తప్పించుకోవాలో ఆమె వివరించారు.ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయినిలు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ వంటి అన్ని విషయాలు వివరించి,విద్యార్థినులను చైతన్యవంతులను చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలోఎఫ్ఎఒవెంకటరమణారెడ్డి,ఎఎంఒ నర్సయ్య,కోర్స్ ఇంచార్జిలు,డి.ఆర్.పి లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకం, శిక్షణ కార్యక్రమం



**ప్రజాపక్షం/మందమర్రి:**కమ్యూనిటి డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మందమర్రి ఏరియాలోని సింగరేణి ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలులోని భూ నిర్వాసితులకు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, నిరుద్యోగులకు మందమర్రి ఏరియాలోని చుట్టుపక్కల గ్రామాల యువతీ యువకులకు, సింగరేణి సేవా సమితి సభ్యులకు తేనెటీగల పెంపకంలో శిక్షణను ఇచ్చి ప్రోత్సహించాలని సింగరేణి యాజమాన్యం కార్యక్రమం చేపట్టినది, తేనెటీగల పెంపకం వలన పర్యావరణ అభివృద్ధి జరిగి జీవవైవిద్యం పరాగ సంపర్కానికి దోహదం చేస్తుందని అలాగే స్థానిక కమ్యూనిటిలకు స్థిరమైన ఆదాయ వనరును అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాతిపదిత పెంపకం, శిక్షణ ఉచితంగా ఉంటుందని చెప్పారు. కావున ఏరియాలోని ఆసక్తి గల పర్సనల్ డిపార్ట్మెట్‌లోని సింగరేణి సేవా సమితి కమ్యూనికేషన్ సెల్‌ను సంప్రదించాలని మందమర్రి ఏరి యా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం..



**ప్రజాపక్షం/సోన్:**నిర్మల్ జిల్లా ఎస్‌పి జానకి షర్మిల ఉత్తర్వుల మేరకు బుధవారం సోన్ మండలంలోని గాంధీనగర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.అందులో భాగంగా 102 బైకులు,03 ఆటోలను తనిఖీ చేశారు.కూమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం,రోడ్డు యాక్సిడెంట్,సైబర్ క్రైమ్ తదితర అంశాల పైన గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ డిఎస్‌పి రాజేష్ మీనా ఐపిఎస్,సోన్ సిఐ ,సోన్ ఎస్ఐ ,లక్ష్మణ్ చందా ఎస్ఐ ,మామడ ఎస్ఐ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే ... నడిరోడ్డుపై ఇంకుడు గుంత..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామంలోని పంచగుడి నుండి నందిపేట్ వెళ్లే రోడ్డు పై ప్రయాణికులకు ఇక్కట్లు నిర్మల్,నిజామాబాద్ జిల్లాలను కలుపుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయింది.కానీ పంచగుడి గ్రామ మధ్యలోనే రోడ్డు నిర్మాణం ఆగిపోయింది దీనితో భారీ వాహనాలు వెళ్లడం వలన గుంతలు ఏర్పడడం జరుగుతుంది.చీకట్లో వెళ్లే ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది దుమ్ము ధూళి రావడం పిల్లలు కూడా రోడ్డు దాటాలంటే భయాందోళనకు గురి అవుతున్నారు.పిల్లల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు.అధికారులు నాయకులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరారు.

## అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటాం

### ఎన్నారై అడ్వైసరీ కమిటీ మెంబెర్ స్వదేశ్ పరికిపండ్ల

**ప్రజాపక్షం/సారంగాపూర్:**సారంగాపూర్ మండలం మలక్ చిం చొలి గ్రామానికి చెందిన కుర్మే దేవన్న(51) ఉపాధి నిమిత్తం గత 20 ఏళ్లుగా పని చేస్తూ ఈ నెల గురువారం ఆకస్మాత్తుగ నిద్రురిస్తు న్న సమయంలో వచ్చిన గుండె పోటు కారణంగా మృతి చెందగా



శుక్రవారం కుటుంబానికి యాజమాన్యం సమాచారం ఇచ్చారు.నేడు కుటుంబ సభ్యులు నిర్మల్‌లో ఎన్నారై అడ్వైసరీ కమిటీ మెంబెర్ స్వదేశ్‌కు మృతుని వివరాలు అందించగా తక్షణమే దుబాయ్ ఎంబాసికిఇమెయిల్‌ద్వారాసమాచారంఅందించిమృతదేహం త్వరలో ఇండియాకు తీసుకురావడానికి చర్యలు చేపట్టమని తెలిపా రు.

## కాల్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బేరి పూజ



**ప్రజాపక్షం/దిలావర్పూర్:**దిలావర్పూర్ మండలంలోని కాల్వ శ్రీ నరసింహస్వామి ఆలయంలో బుధవారం బేరి పూజను ఘనంగా నిర్వహించారు.వేద పండితులు మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.బేరి పూజలో డోలు వాయిద్యం భక్తులను ఆకట్టుకుంది.ఆలయ చైర్మన్ మహేందర్,ఆలయ కార్యవర్గ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకుల మృతి



**ప్రజాపక్షం/ఆర్మూర్:**మండలంలోని చేపూర్ గ్రామ శివారులో బుధవారం ఉదయం 11 గంటలకు ఎన్‌హెచ్ 63 జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్‌హెచ్ఓ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం డిసిఎం వాహనం బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న నాగార్జున్ (21) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు నరేంద్ర (19) పరిస్తితి విషమంగా ఉండడంతో ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్‌హెచ్‌వో తెలిపారు. సంఘటన స్తలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల్లో నాగార్జున్ ఏసి మెకానిక్, నరేంద్ర హైదరాబాద్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ చేస్తున్నట్టు తెలిసింది. ఇరువురిని ఆర్మూర్‌లోని జండాగల్లికి చెందినవారుగా గుర్తించారు.

## భూభారతి సదస్సుల్లో స్వీకరించిన భూ సమస్యల పరిష్కరణ



**ప్రజాపక్షం/కుంటాల** :భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి గ్రామ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్ని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కుంటాల మండలాన్ని భూభారతి రెవెన్యూ సదస్సులకు పైలట్ మండలంగా ప్రభుత్వం ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ నెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కుంటాల మండలంలో జరగనున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొననున్నట్టు కలెక్టర్ తెలిపారు.ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులు,ఆన్‌లైన్ ప్రక్రియ,సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలపై కలెక్టర్ అధికారులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని,నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కిషోర్ కుమార్,బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి,తహసీల్దార్లు కమల్ సింగ్,శ్రీకాంత్,ప్రవీణ్ కుమార్,ఎజాజ్ అహ్మద్,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన కర్షకులు

**ప్రజాపక్షం/ఆర్మూర్:** మునిసిపల్ కేంద్రంలోని ఆలూరు బైపాస్ వద్ద రైతులు రాస్తారోకో నిర్వహించారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని కర్షకులు రోడ్డెక్కారు. గత పదిహేనురోజులుగా రోడ్లపైనే ధాన్యం వర్షానికి నానుతు, ఎండకు ఎండుతు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కలెక్టర్, ఆర్‌డివో రావాలంటూ భీష్మించి కూర్చున్నారు. వాహనాలకు అడ్డంగా పడుకొని నిరసన వ్యక్తం చేశారు. పోలీసులకు రైతులకు మధ్య కొద్దిసేపు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకొని సంఘటన స్తలానికి ఆర్‌డివో రాజాగౌడ్ చేరుకొని రైతులతో చర్చించారు. ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడతామని ఆర్‌డివో రైతులకు సర్దిచెప్పారు. నిరసన కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డితోపాటు బిజెపి నాయకులు మద్దతు తెలిపారు.



## 15 నుంచి ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**మే 15 నుండి 22 వరకు తెలంగాణ ఉమెన్స్ లీగ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ స్థానిక ఉమెన్స్ కాలేజీ క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు టోర్నమెంట్ చైర్మన్ మంతెన రాజేందర్‌రెడ్డి ఒక ప్రటకటనలో తెలిపారు. జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఫారూక్ జావిద్‌ల సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరు జట్లు డికె ఆర్ ఫుట్‌బాల్ క్లబ్, పికెఆర్ ఫుట్‌బాల్ క్లబ్, మెదక్ ఫుట్‌బాల్ అసోసియేషన్ జట్టు యెర్రపల్లి సరస్వతి ఎఫ్‌సి జట్టు, కేర్ ఫుట్‌బాల్ అకాడమీ జట్లు పాల్గొంటున్నాయని బి ప్రతి జట్టులో ఇతర రాష్ట్రాల ముగ్గురు క్రీడాకారులకు అనుమతి ఉందని, ఈ టోర్నమెంట్‌లో ఇండియా క్యాంపుకు ఇండియాకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు ఆడుతున్నట్లు ఆయన తెలిపారు. టోర్నమెంట్ కన్వీనర్‌గా డాక్టర్ కవితారాణి ఆర్గనైజింగ్ సెక్రటరీ యెర్రం సుధీర్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ టోర్నమెంట్ లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ విజేత ఇండియన్ ఫుట్‌బాల్ ఉమెన్స్‌లీగ్‌కు క్వాలిఫై అవుతుందని తెలిపారు. జిల్లాలో మొట్టమొదటిసారి ఫ్లడ్‌లైట్స్‌లో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. 15న టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## ద్విచక్ర వాహన వేలం

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 19వ తేది సోమవారం ఉదయం 11గంటలకు ఒక స్క్రాప్ స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనాన్ని వేలం వేస్తున్నట్లు మోర్తాడ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గుండప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు పై తేది నాడు ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చి 25శాతం ఈఎండి చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చునని గుండప్ప తెలిపారు.

## డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్ విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారానికి ఎంపిక

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి** :నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు శ్రీవిష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్ అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలను గుర్తించి రాజ్ న్యూస్ ఆయనను విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారానికి ఎంపిక చేసింది. హైదరాబాద్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ విస్సా హెల్త్ ఎక్స్ పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయనను జిల్లా పద్మశాలి యువజన సంఘం ఘనంగా సన్మానించింది. శ్రీవిష్ణు సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘ అధ్యక్షులు మెరుగు నాగరాజు ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేస్తూ ఘనసన్మానం చేశారు. కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం ప్రతినిధులు పద్మ సుభాష్, పురుషోత్తం, శ్రీకాంత్, చంద్రకాంత్, పాండురాజ్, రాజేందర్, సాయికృష్ణ, పూల్గం సాయి, రఘువీర్, జగన్, బాలరాజ్, గంగాదాస్ పాల్గొన్నారు.

## గంగామాత విగ్రహ ప్రతిష్టాపన చేసిన ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోబుధవారం బాల్కొండ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి తిమ్మాపూర్ గ్రామంలో గంగామాత దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన గావించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గత ప్రభుత్వంలో దేవాలయ నిర్మాణం కోసం 40లక్షల రూపాయలు ఎండోమెంట్ ద్వారా మంజూరు అయ్యాయని, ప్రస్తుతం ఇప్పుడు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ పీసీఎస్ ఛైర్మన్ బద్దం అశోక్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్లెడ ఏలియా, నాయకులు, గ్రామస్తులు తెలిపారు.

# వందల ఏళ్ల నాటి వృక్షానికి పునర్జన్మ!

### పడిపోయిన చెట్టు మళ్లీ చిగురించింది...



**ప్రజాపక్షం/ఎడపల్లి:**ప్రకృతి తన అద్భుతాలను ఎప్పుడు చాటుతూనే ఉంటుంది. తాజాగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం గుట్ట కింది ప్రాంతంలో గతంలో కురిసిన భారీ వర్షాలకు నేలకూలిన ఒక పెద్ద మర్ర వృక్షం మళ్లీ చిగురించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రకృతి తన సొంత మార్గాల్లో అద్భుతాలు సృష్టిస్తూనే ఉంటుంది. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఒక విశాలమైన మర్రి వృక్షం సంవత్సరన్న క్రితం సంభవించిన పెనుగాలులకు నేలకూలింది. ఇది స్థానికులకు, పర్యాటకులకు ఎంతో విచారాన్ని కలిగించింది. ఎన్నో తరాలుగా ఆ చెట్టు నీడలో సేదతీరిన వారు దానితో అనుబంధం ఉన్న వారు దిగ్భ్రాంతికి గురయ్యారు. అయితే ఆశ్చర్యకరంగా, కాలం గడుస్తున్న కొద్దీ ఆ ఎండిపోయినట్లు కనిపించిన వృక్షం మళ్లీ చిగురించడం ప్రారంభించింది. మొదట చిన్న ఆకులు కనిపించాయి. ఆ తరువాత కొమ్మలు పచ్చదనంతో నిండాయి. ఈ అద్భుతమైన దృశ్యం స్థానికులకు, పర్యాటకులకు కొత్త ఆశను కలిగించింది. ప్రకృతి యొక్క శక్తికి, జీవం యొక్క నిలకడకు ఇది ఒక గొప్ప ఉదాహరణ అని వారు అంటున్నారు. ఈ సంఘటన మనకు ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తు చేస్తుంది. ప్రకృతి ఎల్లప్పుడు ఆశ్చర్యాలకు నిలయం కష్టాలు వచ్చినప్పటికీ జీవం మళ్లీ మొలకెత్తుతుంది అనే సందేశాన్ని ఈ వృక్షం చాటుతోంది. ప్రస్తుతం ఈ అద్భుతమైన దృశ్యాన్ని చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు ప్రకృతి ప్రేమికులు. ఈ వృక్షం ఇప్పుడు ఆ ప్రాంతానికి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విషయం గురించి స్థానికులు మాట్లాడుతూ.. మేము ఈ చెట్టును ఎన్నో ఏళ్లుగా చూస్తున్నాము. అది మాకు ఒక జ్ఞాపకం లాంటింది. అది పడిపోయినప్పుడు చాలా బాధపడ్డాము. కానీ ఇప్పుడు అది మళ్లీ చిగురించడం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఏది ఏమైనప్పటికీ పడిపోయిన చెట్టు మళ్లీ చిగురించడం ప్రజలకు, పర్యాటకులకు ఒక కొత్త ఆశను, ఉత్సాహాన్ని నింపింది. కష్టాలు వచ్చినప్పటికీ జీవితం మొలకెత్తుతుందనే సందేశాన్ని ఈ అద్భుత దృశ్యం చాటుతోంది.

# పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేస్తేనే స్థానిక సంస్థల్లో గెలుస్తాం..

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్..



**ప్రజాపక్షం/ఖానాపూర్** :ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని జె.కె.పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలం లో దశ దిశ చర్చలు జరుగుతాయని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని ఏవిధంగా ముందు కు తీసుకుపోవాలో సూచనలు సలహాలు ఇవ్వాలని కార్యకర్తలను కోరారు.వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్నీ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ప్రతికార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించిగ్రామాల్లో చర్చించాలని కాంగ్రెస్ పార్టీ చెప్పిన వాటికన్నా ఎక్కువ పథకాలు అమలు చేస్తుందని తెలియజేసారు.పార్టీలో పని చేసిన ప్రతి కార్యకర్తలకు గౌరవం ఉంటుదని తెలిపారు.ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.సీనియర్లు జూనియర్ లు అనే వ్యత్యాశలకు పోకుండా వేరే పార్టీ ల నుండి కొత్తవారు వచ్చారు.వారికి విలువనిస్తున్నారు.మాకు ఏం విలువనిస్తున్నారు.అంతర్గతంగా చర్చిచకుండా ఏదైనా సమస్య ఉంటే తన వద్దకు తీసుకురావాలని అన్నారు.రాష్ట్ర పరిశీలకు చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ,మండల స్థాయిలో వాటిని బలోపేతం చేయాలని ఎవరికి ఏ పదవులు ఇవ్వాలో పార్టీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అని ఆలోచన కార్యకర్తల మధ్యలో నుండి తీసేయాలని పార్టీ కోసం పనిచేసేవారిని పార్టీ ఎప్పటికీ గుర్తిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు.మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణు గోపాలచారి కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు అవేజ్.ఆసిపాబాద్ ఇంచార్జి అజ్మీరా శ్యాం నాయక్,ఖానాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్లు రాజుర సత్యం,అంకం రాజేందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజిద్,కాంగ్రెస్ పార్టీ మండల అధక్షుడు దొనికెని దయానంద్,పెంబి మండల అధ్యక్షుడు స్వప్నిల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,మాజీ మర్కెట్ చైర్మన్ కడార్ల గంగనర్సయ్య,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్,యూసూప్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చొప్పదండి దుర్గభవాని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలెగ్జాండర్,ఖానాపూర్,దస్తురాబాదు,కడెం ,ఉట్నూర్ పెంబి,నియోజకవర్గంలోని అన్ని మండలంలోని సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీలు కాదు.. ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారించాలి

### అకాల వర్షాలతో రైతులకు తీవ్ర ఇబ్బందులు

### హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రపంచ అందాల పోటీలను మానుకొని రైతుల కోసం ధాన్యం కొనుగోళ్లపై దృష్టి సారించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం ఇల్లందకుంట మండలం కనపర్తి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అకాల వర్షంతో రైతులు పడుతున్న ఇబ్బందులను రైతులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల పక్షపాతి అని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అన్నదాతలను తీవ్రంగా గోస పెడుతోందన్నారు. పూర్తిస్థాయిలో కోతలు జరిగినప్పటికీ ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. సన్నధాన్యానికి బోనస్ ఇస్తామన్న ముఖ్యమంత్రి బోగస్ మాటలు చెప్పారన్నారు. కనీసం ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వానికి నష్టం వచ్చినా కెసిఆర్ ప్రతిగింజనూ కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రపంచ అందాల పోటీలలో ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని రైతులు రోడ్లపైనే ఆరబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనాలని డిమాండ్ చేశారు.



## స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక బలోపేతం

(మొదటిపేజీ తరువాయి)

ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం అవసరమైన ఈ రోజుల్లో స్వయం ఉపాధి మహిళలకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ఇది వరకే కరీంనగర్‌లో ఎన్నో సంవత్సరాలుగా ఆటో డ్రైవింగ్ వృత్తిలో రాణిస్తున్న పలువురు మహిళా ఆటో డ్రైవర్లు ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తయిన తర్వాత మహిళలు, ఆటోలు కొనుగోలు చేసేందుకు రుణసదుపాయం కల్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బృందాలకు ఎలక్ట్రికల్ ఆటోరంగంలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్‌గా మహిళలు రాణిస్తూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని, డ్రైవింగ రంగంలోకి మరింత మంది మహిళలను ఆకర్షించాలని ఆకాంక్షించారు. ఈ సంధర్బంగా ఆటో డ్రైవింగ్ రంగంలో రాణిస్తున్న మహిళలు వారి అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళ డ్రైవర్లు ఆటో నడుపుతుండగా జిల్లా కలెక్టర్ ప్రయాణించారు. మహిళా ఆటో డ్రైవర్ల శిక్షణకు సహకరించిన బజాజ్ బృందాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి, రాజకిషన్ రెడ్డి, బజాజ్ కంపెనీ మేనేజర్లు అనిల్ కుమార్, నాగరాజులు పాల్గొన్నారు.

## కొత్త ఇంటి నిర్మాణం కలేనా.!

(మొదటిపేజీ తరువాయి)

ధర పెరిగింది.మే చివర నాటికి బస్తా ధర మరో రూ.20 పెరిగి రూ.357కి చెరుతుందని వ్యాపారులు చెబుతున్నారు.చిన్న కంపెనీల సిమెంట్ ధర సైతం బస్తా రూ.50 మేర పెరిగింది.ఐరన్ నెల క్రితం టన్ను ధర రూ.55 వేలు ఉండగా ప్రస్తుతం రూ.60వేలకు పెరిగింది. టన్నుకు రూ.5వేల మేర ధర పెరిగింది.వీటితోపాటు కలర్స్,ఇతర సామగ్రి ధరలు కూడా పెరిగాయి.రెండు నెలల క్రితం వరకు స్క్వేర్ పీట్ నిర్మాణా నికి రూ.1700 వ్యయంకాగా,నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంతో రూ.2000 కు ఖర్చు పెరిగిందని మేస్త్రీలు చెబుతున్నారు. ఒక్కోస్క్వేర్పేట్ పై రూ.300 ఆదనపు భారం పడుతోంది. 200 గజాల్లో డబుల్బె డ్రూం ఇంటి నిర్మాణానికి 800 బస్తాల సిమెంట్ వినియోగం అవుతుంది.సిమెంట్ బస్తా ధర రూ.60 పెరగడంతో రూ. 480,000 అదనపు బారం పడుతోంది.అదే విధంగా నాలుగు టన్నుల ఐరన్ వినియోగం అవుతుండగా టన్ను ధర రూ.5,000 పెరగడంతో,మరో రూ 20,000 భారం పడుతోంది.రెండింటి పైనే రూ .68,000 అదనపు వ్యయం అవుతోంది.మే నాటికి ధరల పెరుగుదల భారం రూ.లక్ష వరకు ఉంటుందని అంచనా.ఈ క్రమంలో కొత్త ఇంటి నిర్మాణం కలే అని గృహ నిర్మాణ దారలు వాపోతున్నారు.ఇదిలా ఉంటే గత ఏడాది సిమెంట్ పరి శ్రమలకు ఆశా జనంగా లేకపోగా,ప్రస్తుతం ధరల పె రుగుదలతో వాటికి ఆదాయం పెరగనుంది.సిమెంట్ ధర మరో రూ.20 పెరిగే అవకాశం..దేశీయ మార్కెట్లో సిమెంట్ ధరలు పెరుగుతూ వస్తున్నాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025–26 లో సిమెంట్ ధరలు 2 నుంచి 4శాతం(సుమారు రూ.15 నుంచి రూ.20)మేర పెరిగే అవకాశం ఉంది.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను విచారించాలి

(మొదటిపేజీ తరువాయి)



చేపట్టిన భూభారతి చట్టంలో నూతన ఆర్ఒఆర్‌లో పొందుపరిచిన అంశాలపై అధికారులు, రైతులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పెంచికల్ పేట మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక ఎంపిక చేసుకొని గత 12 రోజుల నుండి మండలంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని ఈ సదస్సులలో రైతులు తమ సమస్యలను నిర్ణీత నమూనా ఫారంలో నింపి అందజేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలన జరిపి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణతో రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను భూభారతి చట్టంలోని అంశాలకు లోబడి దరఖాస్తులను పరిష్కరించాలని, ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా పని చేయాలని తెలిపారు. అనంతరం ఎల్కపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతుల సమస్యలను తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ సందస్సులలో వచ్చిన దరఖాస్తులను డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులు గల వివరాలను సరిచూసి క్షేత్రస్థాయి పరిశీలన జరిపాలని తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, సదస్సులు వచ్చిన ప రతీ దరఖాస్తును రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్ రావు, కవిత, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకు ఆదరణ కరువు..!

(మొదటిపేజీ తరువాయి)

మెరుగైన ఆదాయం సాధించేందుకు అవసరమైన సలహాలు,సూచనలు ఇవ్వడంలో వ్యవసాయశాఖతో పాటు అనుబంధ శాఖలైన పశు,మత్స్య, ఉద్యాన,పట్టు, పౌలి,మార్కెటింగ్ వంటి వాటిల్లో సైతం ఒకే పరిస్థితి నెలకొంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన ఆత్మద్వారా శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు,క్షేత్రస్థాయి పర్యటనలు,నూతన సాంకేతికత అభివృద్ధి అంశాలు,కిసాన్ మేళాలు,శాస్త్రవేత్తలతో రైతుల సమావేశాలు,ఎరువులు,విత్తనాలు వినియోగం,సాగులో కనబరిచిన ప్రోత్సాహకాలు పలు అవగాహన కామెరుగైన ఆదాయం సాధించేందుకు అవసరమైన సలహాలు,సూచనలు ఇవ్వడంలో వ్యవసాయశాఖతో పాటు అనుబంధ శాఖలైన పశు,మత్స్య, ఉద్యాన,పట్టు, పౌలి,మార్కెటింగ్ వంటి వాటిల్లో సైతం ఒకే పరిస్థితి నెలకొంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన ఆత్మద్వారా శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు,క్షేత్రస్థాయి పర్యటనలు,నూతన సాంకేతికత అభివృద్ధి అంశాలు,కిసాన్ మేళాలు,శాస్త్రవేత్తలతో రైతుల సమావేశాలు,ఎరువులు,విత్తనాలు వినియోగం,సాగులో కనబరిచిన ప్రోత్సాహకాలు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వర్తించాల్సి ఉన్నప్పటికీ నిధులు రాక ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు.

సదస్సులు లేవు..యాత్రలు కనిపించవు..

ప్రస్తుత వానాకాలంలో ఎలాంటి సూచనలు,సలహాలు,సదస్సులు,విజ్ఞాన యాత్రలు ఆత్మ ద్వారా జరగడం లేదు.అందుబాటులో శాస్త్రవేత్తలు,వ్యవసాయ,అనుబంధ శాఖల అనుభవజ్ఞులైన అధికారులు ఉన్నప్పటికీ ఫలితం లేకుండా పోతుంది.గతంలో జిల్లాలోని ప్రతి నియోజకవర్గ కేంద్రం,వ్యవసాయ సబ్ డివిజన్ కేంద్రాల్లో ఘనంధ్గ రైతు సదస్సులు నిర్వహించేవారు.రైతులను రప్పించి స్థానికంగా పలు ప్రదర్శలు ఇచ్చేవారు.ప్రతిఏడాది వేసవి,వానాకాలం సీజన్లకు ముందుగా ఇతర జిల్లాలో అనుసరిస్తున్న విధానాలను ప్రత్యక్షంగా వివరించేందుకు ఆత్మపథకం కింద ప్రత్యేక బస్సుల్లో విజ్ఞాన యాత్రలకు రైతులను తీసుకువెళ్లి అవగాహన కల్పించేవారు.ప్రస్తుతం ఇటువంటి వాటికి అధికారులు స్వస్తి పలకడంతో రైతులకు ఎవరికి వారే మెలుకువలను తెలుసుకుని సాగుచేసుకునే దుస్థితి నెలకొంది.ర్యక్రమాలు నిర్వర్తించాల్సి ఉన్నప్పటికీ నిధులు రాక ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు.

సదస్సులు లేవు..యాత్రలు కనిపించవు..
ప్రస్తుత వానాకాలంలో ఎలాంటి సూచనలు,సలహాలు,సదస్సులు,విజ్ఞాన యాత్రలు ఆత్మ ద్వారా జరగడం లేదు.అందుబాటులో శాస్త్రవేత్తలు,వ్యవసాయ,అనుబంధ శాఖల అనుభవజ్ఞులైన అధికారులు ఉన్నప్పటికీ ఫలితం లేకుండా పోతుంది.గతంలో జిల్లాలోని ప్రతి నియోజకవర్గ కేంద్రం,వ్యవసాయ సబ్ డివిజన్ కేంద్రాల్లో ఘనంధ్గ రైతు సదస్సులు నిర్వహించేవారు.రైతులను రప్పించి స్థానికంగా పలు ప్రదర్శలు ఇచ్చేవారు.ప్రతిఏడాది వేసవి,వానాకాలం సీజన్లకు ముందుగా ఇతర జిల్లాలో అనుసరిస్తున్న విధానాలను ప్రత్యక్షంగా వివరించేందుకు ఆత్మపథకం కింద ప్రత్యేక బస్సుల్లో విజ్ఞాన యాత్రలకు రైతులను తీసుకువెళ్లి అవగాహన కల్పించేవారు.ప్రస్తుతం ఇటువంటి వాటికి అధికారులు స్వస్తి పలకడంతో రైతులకు ఎవరికి వారే మెలుకువలను తెలుసుకుని సాగుచేసుకునే దుస్థితి నెలకొంది.

# రసాయనాల వినియోగం తగ్గించాలి

## మల్లారెడ్డిపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** వ్యవసాయంలో యూరియాను ప్రతి పంటకు శాస్త్రయంగా నిర్ణయించిన మోతాదు లోను వేసుకోవాలని మోతాదుకు మించి అధికంగా యూరియా వేయడంవలన పంటకు నష్టంతో పాటు పర్యావరణం భూమికి హాని కలుగుతుందని వ్యవసాయశాస్త్రవేత్త డాక్టర్ జి. సంతోష్ కుమార్ అన్నారు. హసన్ పర్తి మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో యూరియాను ప్రతి పంటకు శాస్త్రీయంగా నిర్ణయించిన మోతాదు వేసుకోవాలని మోతాదుకు మించి అధికంగా వాడడం వలన పంటకు నష్టంతో పాటు పర్యావరణం భూమికి హానికలుగుతుందని తెలియజేశారు రైతులకు సాగు ఖర్చులు పెరగడం పంట నష్టాలు ఎక్కువగా ఉంటాయని సాయం పంట నష్టాలు ఎక్కువగా ఉంటాయని వ్యవసాయంలో నీటిని సమర్థవంతంగా ఎలా వాడుకోవాలని అంశాల పైన అవగాహన కల్పించారు వ్యవసాయంలో అధిక రసాయనాలు వినియోగం తగ్గించాలని అన్నారు. డాక్టర్ సి. సౌజన్య మాట్లాడుతూ వ్యవసాయంలో పంటల మార్పిడి పద్ధతులను అనుసరించడం వేప కషాయాలను వినియోగించడం వలన రైతులు ఎరువులను, పురుగు మందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని జాగ్రత్తగా దాచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ రసీదులను పంట నష్టం వచ్చినప్పుడు భీమ పొందేటప్పుడు ఈ రసీదులు ఉపయోగపడతాయని అన్నారు నాణ్యతలేని విత్తనాలు ఎరువులు పురుగు మందులను కొనుగోలు చేయరాదని సాగులో రసాయన వినియోగం వినియోగం తగ్గించుకోవాలని కోరారు పర్యావరణం లో చెట్ల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. చెట్లను నరికి వేయడం వంటివి తగ్గించాలని పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి అనూష మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు గుర్తింపు కార్డులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కార్యక్రమంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు భూమి పట్టా పాస్ బుక్కు ఆధార్ కార్డు లింక్ ఉన్న ఫోన్ నెంబర్లు రైతు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ప్రతి రైతుల సద్విని చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. జి .సంతోష్ కుమార్ , యస్ సౌజన్య ,వ్యవసాయ విస్తరణాధికారి అనూష వ్యవసాయ కళాశాల విద్యార్థులు మల్లేష్, శాలిని పాల్గొన్నారు.

## నారదా మూర్తిని స్మరించుకున్న భక్తులు

**ప్రజాపక్షం/నెక్కొండ:** కొన్ని వేల సంవత్సరాల క్రితం దేవతలకు మానవులకు సంధానకర్తగా తన తుంబుర నాదం ద్వారా పద్య రూపముగా, పాటల రూపంగా వివరించే మహోన్నతమైన వ్యక్తి నారద మహర్షి తను ఏ పని చేసినా లోక కళ్యాణం కోసం చేసేవారని పురాణ హితహాసాల ద్వారా మనకు తెలుసు, అలాంటి మహోన్నతమైన నారద మహర్షి జయంతి బుధవారం ఆయన భక్తులు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు బేసి ఆయనను స్మరించుకున్నారు. తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సీఐ శ్రీనివాస్, ఎస్సై మహేందర్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏపిఎం శ్రీనివాస్, ఏపీఓ జాకబ్, మండల విద్యా అధికారిని రత్నమాల, పలువురు మాట్లాడుతూ, నాటి నారద మహర్షి పాత్రను ప్రస్తుతం పత్రికా వివేఖరులు పోషిస్తున్నారని, ప్రజలకు ప్రభుత్వాలకు అధికారులకు సంధానకర్తలుగా వ్యవహరిస్తూ, పలువర్గాల ప్రజలు నారద మహర్షి వారసులుగా పత్రిక విలేకరులను పోల్చినారు.

## రైతన్న విధానంలో మార్పు లేకపాయే..

**ప్రజాపక్షం/నెక్కొండ:** రైతులు వారి పంట పొలాల్లో పత్తి మొక్కజొన్న తదితర పంట వ్యర్థాలను నేరుగా పంట చేలల్లోనే కాల్చకూడదని అలా చేసిన యెడల భూసారంలో కొన్ని విలువైనవి పంటలకు అవసరమైన క్రిమి కీటకాలు చనిపోతాయని తద్వారా పంట దిగుబడి తగ్గుతుందని ఎన్నో రైతు అవగాహన సదస్సులో ప్రతి రైతుకు చెప్పిన వినిపించు కోవడంలేదని వరంగల్ జిల్లా నెక్కొండ మండల వ్యవసాయ అధికారి ఏ నాగరాజు మండలంలోని పనికర లో జరిగిన రైతు అవగాహన సదస్సులో ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా మండలంలో యదేచ్ఛగా రైతులు సాయంత్రం వేళలో పంట చేలలో పత్తి చెట్లను తగల పెడుతున్నారని ఆయన అన్నారు. ఈ విధానం సరైనది కాదని అలా చేస్తే పంట దిగుబడి తగ్గుతుందని, పంటలకు కొత్త రకాల వైరస్లు సోకినప్పుడు, విత్తనాలు సరైనవి కాదు అంటూ, అధికారులు పట్టించుకోవడం లేదంటూ, ఆరోపణలు చేస్తారు. ఇది సరైన విధానం కాదన్నారు. మారుతున్న పరిస్థితుల దృశ్య రైతు వ్యవసాయ అధికారుల సూచనలు మేరకే వ్యవసాయం కొనసాగించాలని, ఇప్పటికైనా రైతులు పత్తి, మొక్కజొన్న, తదితరులను భూమిలోనే కలిసిపోయేలా చూడాలని,అలా చేస్తే సారవంతంగా భూమికి బలం చేకూరు తుందన్నారు.

## కొమ్మూరితోనే అభివృద్ధి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల అభివృద్ధి కొమ్మూరితోనే సాధ్యమని పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీనివాసగార్డెన్స్‌లో కాంగ్రెస్ మండల కార్యకర్తల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది.సీనియర్ నాయకులు మాట్లాడారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించండి




**ప్రజాపక్షం/మహాదేవపూర్:** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల మండల బాద్యులు కుమ్మరి రాజు పిలుపు నిచ్చారు.కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు మండలంలోని ఎడపల్లి గ్రామంలో బుధవారం వాల్ పోస్టర్ విడుదల చేసారు.ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ ఈ నెల 20 న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మెకు సంయుక్త కిసాన్‌మోర్చా సంపూర్ణ మద్దతు తెలిపిందని అన్నారు.సంఘటిత,అసంఘటిత కార్మికులు,ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు,ఉద్యోగులందరూ భారీ స్థాయిలో తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విదానాలు,మతోన్మాద చర్యలను దూకుడుగా అమలు చేస్తుందని దాన్ని తిప్పికొట్టాలని అన్నారు. కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తెలిసి వచ్చేలా సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తు కార్పోరేట్ శక్తులకు వంతపాడుతుందని నాలుగు లేబర్ కోడ్లలను తిప్పికొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవాల్సిన బాద్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం డైరెక్టర్ దుర్గయ్యకు సన్మానం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం డైరెక్టరవ గా ఎన్నికైన మాజీ ఎంపిటీసీ మంచినీళ్ల దుర్గయ్యను మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాబు బుధవారం దేవస్థానం ఆవరణలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించినట్లు మంచినీళ్ల దుర్గయ్య తెలిపారు.ఈ సందర్భంగా మంచినీళ్ల దుర్గయ్య,లేతకరి రాజబాబు మాట్లాడుతూ పార్టీకి విధేయతతో పని చేసిన తనకు ప్రముఖ దేవస్థానానికి డైరెక్టర్ గా నియమించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, యువ నేత శ్రీనుబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దళితులకు కాంగ్రెస్ పార్టీలో ప్రత్యేక స్థానం ఉంటుందని నిరూపించారని అన్నారు.విధేయతతో పార్టీకి పనిచేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ గుర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నట్లు తెలిపారు.

## అభయాంజనేయ ఆలయ అభివృద్ధికి విరాళం

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం రిటైర్డ్ టీచర్ పిల్లల నారాయణ భార్య కీ.శే. వీరలక్ష్మి రూ. 1,01,116 ఆలయ నిర్వాహకులు గ్రామస్థులు సమక్షంలో విరాళంగా అందజేశారు. ఈ ఆలయంలో మే 19న విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరగనుంది. విరాళం అందజేసిన పిల్లల నారాయణను ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు, రిటైర్ టీచర్ నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలం లోని జీడికల్ గ్రామం లోని గల, జై శ్రీమన్నారాయణ శ్రీ వీరాచల జీడి కంటి శ్రీరామచంద్రస్వామి, దేవాలయంలో, బుధవారం, ఉదయం, అర్చకులచే,పూర్వకాలం నాటి, చండ ప్రచండ (ద్వార పాలకులను) పున : ప్రతిష్ట, కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో, జనగామ ఉప్పలమ్మ (అమ్మ బావి) దేవస్థానం ఆలయ అధికారి, కేకే రాములు, దేవస్థాన చైర్మన్, మూర్తి, డైరెక్టర్, ఉడుగుల, వెంకన్న, దేవస్థాన జూనియర్ అసిస్టెంట్, కే భరత్, మల్లేశం, అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ మండల అధ్యక్షుడిని తొలగించాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిని తొలగించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పందు కనకయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఒంటెద్దు పోకడలతో ప్రతిపక్షాలకు తొత్తులుగా వ్యవహరిస్తూ కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తూ పార్టీకి తీవ్ర నష్టం చేకూరుస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కూడా అర్హులకు కాకుండా తనకు నచ్చిన వారికి ఇచ్చుకుంటూ పార్టీకి, కార్యకర్తలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని వెంటనే ఆయనను మండల పార్టీ అధ్యక్షుని పదవి నుండి తొలగించాలని లేదంటే పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని ఏకపక్షంతో తీర్మానం చేసి డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి, కార్యకర్తల సంతకాలతో కూడిన లేఖను పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దామెర థామస్, అర్జుల సుధాకర్‌రెడ్డి, చిలువేరు సంపత్, రాజు, నరసింహులు, చంద్రయ్య, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు విశిష్ట కార్డు

**ప్రజాపక్షం/నెక్కొండ:** రాబోయే రోజుల్లో ప్రతి రైతుకు విశిష్ట కార్డు రైతులకు ముఖ్యమని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర లో రైతు విశిష్ట కార్డుల రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి నాగరాజు అన్నారు. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి కిసాన్ యోజన తో పాటు ఎరువులు, విత్తనాలు, కొనుగోలు కేంద్రాల్లో పంటలు అమ్ముకున్న రోజున ఈ 11 అంకెలతో ప్రభుత్వం జారీ చేయనున్న విశిష్టత కార్డు ప్రభుత్వం తప్పనిసరి అనే విధానాన్ని కల్పించ నున్నదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నూతన విధానాన్ని రైతుల కోసం ప్రవేశపెట్టిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రైతు విశిష్టత రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఆయన అన్నారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి వసంత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## హింసించినా..ధర్మాన్ని వీడని ఉక్కుమనిషి



**ప్రజాపక్షం/నెక్కొండ:** 40 రోజులు హిందూ ధర్మాన్ని విడాలంటూ చిత్రహింసలు పెట్టిన ఔరంగజేబు హింసలు భరించారే తప్ప తన ధర్మాన్ని వీడని మహోన్నతమైన త్యాగశీలి చత్రపతి శంబాజీ మహారాజ్ నేటి భారతీయులకు స్ఫూర్తి అని ఆయన జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో బుధవారం నివాళులు అర్పించి కీర్తించారు.